Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ శనివారం 22.06.2024

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇంటి వద్ద ఉద్రిక్తత..!

* నీట్ పరీక్ష రద్దు చేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళన
* ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆధ్వర్యంలో నిరసన
* ఆందోళనలో పాల్గొన్న ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాలు



## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వార్నింగ్

* 9:15 లోగా ఆఫీసులో ఉండాల్సిందే..
* లేదంటే ఆఫ్ డే లీవ్ కింద పరిగణిస్తామని పర్సనల్ డిపార్ట్ మెంట్ హెచ్చరిక
* ఉద్యోగులందరూ బయోమెట్రిక్ తోనే హాజరు వేయాలని సూచన
* విధులకు ఆలస్యంగా వచ్చేవారికి చెక్ పెట్టేందుకు నిర్ణయం



# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం..

## నా జీవితంలో ఈ రోజు చరిత్రాత్మకం : సీఎం

తెలంగాణవీణ, హైదరాబాద్



* 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9 వరకు కటాఫ్..
* ఆగస్టు 15 లోగా చెల్లింపుల ప్రక్రియ పూర్తికి ఏర్పాట్లు
* రూ.31 వేల కోట్లు వెచ్చించనున్న రాష్ట్ర ప్రభుత్వం..
* రైతు భరోసా విధి విధానాలపై మంత్రివర్గ ఉపసంఘం..
* అందరితో చర్చించి జులై 15 లోగా నివేదిక..
* మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన సీఎం రేవంత్‌రెడ్డి.
* ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ..

రుణమాఫీపై రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'ఎక్స్'లో తెలిపారు. 'నా జీవితంలో ఈ రోజు చరిత్రాత్మకం. 2022 మే 6న వరంగల్ వేదికగా లక్షలాది మంది తెలంగాణ రైతులకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ.. ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ. నా సారథ్యంలో మంత్రివర్గం ఆ మాటను నిలబెట్టుకుంది. ఏకకాలంలో రుణమాఫీ చేయాలని నిర్ణయం తీసుకుంది' అని ఆయన పేర్కొన్నారు

### ఏపీ అసెంబ్లీ నిరవధిక వాయిదా

* ఏపీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యన్నపాత్రుడు
* అయ్యన్నకు చంద్రబాబు, పవన్, సభ్యుల అభినందనలు

### హీరో విజయ్ పుట్టిన రోజు వేడుకల్లో అపశృతి

* విన్యాసాలు చేస్తుండగా ఒక్కసారిగా అంటుకున్న మంటలు
* బాలుడితో పాటు ఇద్దరికి తీవ్రగాయాలు
* చెన్నై శివారులోని నీలాంగరైలో ఘటన

## ముద్రగడ కుమార్తె బర్లపూడి క్రాంతి ట్వీట్

* మా నాన్న పద్మనాభరెడ్డిగా పేరు మార్చుకున్నారు
* కానీ ఆలోచనా విధానం మార్చుకోకపోవడం బాధాకరం
* పవన్ కల్యాణ్‌కు ఏం చేయాలో స్పష్టత ఉంది-క్రాంతి
* మా తండ్రికే స్పష్టత లేదు అనిపిస్తోంది
* పవన్‌ను విమర్శిస్తే గట్టిగా ప్రతిఘటిస్తా-క్రాంతి



## తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కార్యాలయం కూల్చివేత



తాడేపల్లిలో నిర్మాణంలో ఉన్న వైసీపీ కేంద్ర కార్యాలయాన్ని CRDA అధికారులు కూల్చి వేస్తున్నారు. తె.జా 5.30 గంటల నుంచి భారీ పోలీస్ బందోబస్తు మధ్య బుల్డోజర్లు, పొక్లెయినర్లతో కూల్చివేతలు చేసారు..

# చంద్రబాబుతో పోటీ పడే అవకాశం వచ్చింది: సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణవీణ, హైదరాబాద్



మనకు గుర్తింపు రావాలంటే సమర్థుడైన ఆటగాడితో పోటీపడాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో పోటీ పడి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు నడిపే అవకాశం నాకు వచ్చింది. గతంలో నేను 12 గంటలే పనిచేస్తే చాలనుకునేవాడిని. కానీ ఇప్పుడు మనం కూడా చంద్రబాబులా 18 గంటలు పని చేస్తూ ఆయనతో పోటీ పడదామని అధికారులు, సహచరులతో చెప్పాను" అని బసవతారకం ఆసుపత్రి 24వ వార్షికోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బసవతారకం ఆసుపత్రి 24వ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన రేవంత్ రెడ్డి తెలంగాణలో త్వరలో హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో 500 నుంచి 1000 ఎకరాల్లో వైద్యరంగంలో రాణించిన సంస్థలకు అవకాశం ఇస్తామన్నారు. అన్ని రకాల జబ్బులకు సంబంధించి ఇక్కడే వైద్యం అందేలా హెల్త్ టూరిజం హబ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇక సంకీర్ణ రాజకీయాలకు పునాది వేసింది ఎన్‌టీఆరే అని రేవంత్ అన్నారు. కిలో బియ్యం రూ. 2కు, జనతా వస్త్రాలు వంటి అనేక సంక్షేమ పథకాలను ఆయన ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. సినీ రంగాన్ని బాలకృష్ణ చూసుకుంటారని, ఆయన అల్లుళ్లు లోకేశ్, భరత్ రాజకీయాలు, సంక్షేమం బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మాదాపూర్ లో డ్రగ్స్...



తెలంగాణవీణ, హైదరాబాద్

డ్రగ్స్ పై నార్కో టిక్ బ్యూరో పోలీసులు ఉక్కుపాదం మోపుతూ పటిష్ఠ చర్యలు తీసుకుంటున్నా.. డ్రగ్స్ రవాణా మాత్రం ఆగడంలేదు. మరోసారి హైదరాబాద్ మాదాపూర్లో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. బెంగళూరు నుంచి హైదరాబాద్ నగరానికి తీసుకొచ్చిన డ్రగ్స్ ను నార్కోటిక్ బ్యూరో పోలీసులు పట్టుకున్నారు.డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న సాయి చరణ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు.డ్రగ్స్ ని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి ట్రావెల్స్ డ్రైవర్స్ ద్వారా బెంగళూరు నుంచి హైదరాబాద్ కు డ్రగ్స్ రవాణా చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సాయి చరణ్ నుంచి పెద్ద మొత్తంలో ఎండిఎంఏ డ్రగ్స్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సాయిచరణ్ తోపాటు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న మాలిక్ లోకేష్, సందీప్ రెడ్డి, రాహుల్, సుబ్రహ్మణ్యం అనే నలుగురు వ్యాపారవేత్తలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలు : కేటీఆర్

తెలంగాణవీణ, హైదరాబాద్



సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్. రేవంత్ అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సమాధి నుంచి తలదించుకుంటున్నారని చెప్పారు. 60 ఏళ్ల పాటు తెలంగాణకు గోస పెట్టి, వేల మందిని క్రూరంగా చంపిన పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. తెలంగాణ ప్రయోజనాలను హక్కులను వనరులను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలని ఆరోపించారు.

ఇప్పటికే జల వనరులను తాకట్టు పెట్టిన రేవంత్, సింగరేణి ప్రైవేటీకరణకు బీజేపీకి సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. గతంలో అడ్డగోలుగా తెలంగాణ గనులను రెండు కంపెనీలకు బీజేపీ కేటాయించినా, బీఆర్ఎస్ వ్యతిరేకించడం వల్లనే అక్కడ మైనింగ్ ప్రారంభం కాలేదని అన్నారు. కానీ ఈరోజు గనుల వేలంకు కాంగ్రెస్, బీజేపీ ఒకటయ్యాయని అన్నారు. రేవంత్ చెప్పిన రెండు కంపెనీలు గతంలో కాంగ్రెస్, శివసేన ప్రభుత్వ హయాంలో మహారాష్ట్రలో గనులు దక్కించుకున్నాయని అన్నారు కేటీఆర్. తెలంగాణ ఆస్తులు, హక్కులు, వనరులు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆస్తులు తాకట్టు పెట్టే నేరాల్లో కాంగ్రెస్, బీజేపీ భాగస్వాములని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర నదీ ప్రాంత హక్కుల రక్షణలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణలో బీజేపీకి కాంగ్రెస్ సహకారం అందించిందని ఆరోపించారు. అన్ని రంగాలకు ద్రోహం చేస్తున్న పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు.